భద్రకాళి మాతకు లక్ష కనకాంబర పుష్పార్చన



2 లో


# సూర్య

దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం । 12 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 10


# ఈద్ ముబారక్

## భక్తి శ్రద్ధలతో రంజాన్





హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ : పవిత్రమైన రంజాన్ పండుగను గురువారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈద్గాల వద్ద పెద్ద సంఖ్యలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. నెల రోజుల పాటు ఉపవాసాలు పాటించి గురువారం ఈద్గా ల్లో నమాజ్లు చేశారు. మత పెద్దలు సందేశం ఇచ్చారు. సమాధుల వద్ద నివా ళులు అర్పించారు. గ్రేటర్ వరంగల్‌లో గురువారం ముస్లింలు రంజాన్ పండుగ ను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వరంగల్ ఫోర్ట్ రోడ్డు లోని మిగతా 2లో..





## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

2 లో

రంజాన్ శుభ కాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

ముస్లింల అభ్యున్నతికి వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్న

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

మంత్రిగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్ని ఇచ్చింది

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించా

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



2 లో



8 లో

## ఫైనాన్స్ వ్యాపారులపై పోలీసుల ఉక్కు పాదం

అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడులు

12 మందిపై కేసులు నమోదు

రూ. 3,71,240, పలు డాక్యుమెంట్లు స్వాధీనం

## ఘనంగా రంజాన్ పండుగ



మంగపేట, ఏప్రిల్ 11, సూర్య(మేజర్ న్యూస్): మంగపేట మండలంలో (ఈద్-ఉల్-ఫితర్)రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. బుధవారం నెలవంక కనిపించడంతో ముస్లింల ఉపవాసానికి తెరపడింది. పేదా, సాదా అనే తేడా లేకుండా ముస్లిమ్ లు పండుగ ఘనంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా మసీదు నందు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, గురువు (అల్లా) చెప్పిన ఆచార హితవును అవలంబించాలని ప్రతి మనసులోనూ పునాది వేసుకున్నారు.

## ఈద్ ముబారక్

మొదటి పేజీ తరువాయి..

ఖిలా వరంగల్, హనుమకొండ బొక్కల గడ్డ ఈద్గాలలో మస్లిం సోదరులు సామూహిక ప్రార్ధనలు జరిపారు. మద పెద్దలు ఖురాన్ సందేశం ఇచ్చారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు పుర ప్రముఖులు ఈద్గాల వద్దకు చేరుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాల వద్ద పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## భద్రకాళి మాతకు లక్ష కనకాంబర పుష్పార్చన



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 11, వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్ధానంలో వసంత నవ రాత్రులలో భాగంగా గురువారం అమ్మ వారికి లక్ష కనకాంబర పుష్పార్చన అంగ రంగ వైభ వంగా నిర్వహించారు. వసంత నవరా త్రులలో భాగంగా గురువారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం నిర్వహించి పిమ్మట నవరాత్ర ఉత్సవాంగ జపహోమార్చనా భిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి లక్ష కనకాంబర పుష్పార్చన జరిపి అమ్మ వారికి షడ్రుతువులు, షడ్చక్రాల అధి దేవతలకు ప్రీతికరమైన భోగములను క్షీరాన్నం, పెరుగన్నం , నువ్వుల చద్ది, ఆవ చద్ది, పెసరు చద్ది, పులిహోర ఇత్యాది మహా నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. గురువారం అధిదేవత బ్రహ్మ ఈయన సృష్టికర్త. అమ్మ వారు అష్టమూర్తులలోని ఒక విభూతియే బ్రాహ్మీ, ఆ బ్రాహ్మీ శక్తియే బ్రహ్మ రూపంలో ఈ సృష్టి కార్యాన్ని నిర్వహిస్తుందని, తదియ తిథికి అధిదేవత కూడా అమ్మ వారే. జగన్మాతకు ప్రీతికరమైన కనకాంబరాలతో అమ్మ వారికి లక్ష పుష్పార్చన జరపడం విశేషమని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 11 (మేజర్ న్యూస్): మతసామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుంది అని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రములో గురువారం రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి సీతక్క ఈద్గాకు చేరుకొని ముస్లిం లకు శుభాకాంక్షలు తెలిపారు. మత గురువులు ఈ సందర్భంగా సీతక్కను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పేర్కొన్నారు. క్రమశిక్షణతో ఉండటం, ఐకమత్యంతో మెలగటం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని,



ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

### ముస్లింల అభ్యున్నతికి వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని అటవీ, పర్యావరణ , దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం వరంగల్ తూర్పు నియోజ కవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఖిలా వరంగల్, పోతన నగర్ ఈద్గాల్లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉప వాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరపు కుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.



**ఉర్సు దర్గా పీఠాధిపతి అతిథ్యాన్ని స్వీకరించిన మంత్రి సురేఖ...**

రంజాన్ పండుగను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా నివాసంలో అతిథ్యాన్ని స్వీకరించారు. ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, వారి తండ్రి నవీద్ బాబా, ఇతర కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రత్యక వంటకమైన షీర్ ఖుర్మాను మంత్రి సురేఖ స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మండి బజార్‌లోని ఖుర్షీద్ హోటల్ యజమాని ఖుర్షీద్ అహ్మానం మేరకు వారి ఇంటిని సందర్శించి అతిథ్యాన్ని స్వీకరించారు. రంజాన్ పండుగ ను పురస్కరించుకొని ఖుర్షీద్ కుటుంబ సభ్యులు మంత్రి కి సాదర స్వాగతం పలికి నూతన వస్త్రాలను ప్రదానం చేశారు. మంత్రి సురేఖ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.





# ఈసారి బిజెపి గెలిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

## యువసేన అధ్యక్షులు భోగ అనిల్



ఇనుగుర్తి ఏప్రిల్ 10 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో చిన్న ముప్పారం గ్రామంలోని పెద్ద తండాలో మోడీ పదేళ్ల కాలంలో అభివృద్ధి చేసినటువంటి సంక్షేమ పథకాలను గురించి ఇంటింటా తిరిగి వివరిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ని గెలిపించాలని యువసేన అధ్యక్షులు బిజెపి నాయకులు భోగ అనిల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు విద్యావేత్త మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ మహబూబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినాడు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఎక్స్ప్రెస్ ట్రైన్స్ కు మహబూబాబాద్ లో హాల్టింగులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పార్లమెంట్ ఎన్నికలలో తప్పనిసరిగా బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంగీ టైలర్ శ్రీనివాస్, బానోత్ సుధాకర్, బానోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ముస్లింల పవిత్ర పండుగ రంజాన్

## మసీదు సదరు ఎస్ కే యాకూబ్ పాష



నెల్లికుదురు ఏప్రిల్ 11 మేజర్ న్యూస్(సూర్య) ఎటువంటివిభిన్నభేదాలులేకుండా ముస్లిం సోదరులందరూ కలిసిజరుపుకునే పవిత్ర పండుగ రంజాన్ అనిసదరుఎస్ కే యాకూబ్ పాష అన్నారు.గురువారం మండల కేంద్రంలో సదరుయాకుబ్ పాష,నయబ్ సదర్ అజ్గర్ అలీ ఆధ్వర్యంలో ఈద్గ వద్ద మోల్ సాబ్ అబ్దుల్ ముత్తలిబ్ సమక్షంలో నమాజులుజరి పిఅలాయ్ బలాయ్ తీసుకున్నారు.అనంతరం మతపెద్దలు మాట్లాడుతూమానవాళికి ఇస్లాం ఒక నూతన మార్గాన్ని జీవన విధానాన్ని పరిచయం చేసినఖురాన్ గ్రంథంఆవిర్భవించిన మాసమే రంజాన్ మాసం అనిఅన్నారు.రంజాన్ మాసం మొదలైనప్పటినుండిపవిత్రంగా ఉంటూ నమాజులు చేస్తూ,ఉపవాసాలు చేస్తూభక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగనుజరుపుకుం టామని అన్నారు.ముస్లింలందరూరంజాన్ పర్వదినాన నూతన వస్త్రాలు ధరించిసేమ్యాలు పంచి పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాహెబ్ పాష,సల్మాన్, జాఫర్, అహ్మద్ ,సమీర్,ఇమ్రాన్ లు,నవాజ్,మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి రెహమాన్,సుభాన్,అప్సర్ పాష,జహూర్ పాషా,బాబర్ సాబ్,సిరాజ్,హనీఫ్,మగ్దుల్,ఎండి కాసిం,షమల్ తదితరులుఉన్నారు.

## లింగగిరిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని లింగగిరి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం 197వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు మాదారపు రఘు, గ్రామ మాజీ సర్పంచ్ మదారపు భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, బన్నీ, నాని, సిద్దు, విజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ జోతిబా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు పులే (1827 ఏప్రిల్ 11 నుంచి 1890 నవంబరు 28 వరకు) జీవించి ఉన్నారు. ఒక భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలుగా, అన్నిరకాలుగా అణచివేతకుగురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. అని కొనియాడారు ఆయన భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడు. ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు వీరి యొక్క జీవిత చరిత్ర ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు వార్డ్ కౌన్సిలర్లు తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు శ్రేయో భిలాషులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న మంథనిలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయండి




మల్హార్ రావ్, ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 13 శనివారం మంథనిలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంతో పాటు మంథని ప్రాంత అభివృద్ధి ప్రదాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ కీ.శే స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి సభను విజయవంతం చేయవలసిందిగా దండు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంభ సభ్యులు,దుద్దిళ్ల అభిమానులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించాలని కోరారు. అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు మహిళ నాయకురాల్లు,యూత్ కాంగ్రెస్,దళిత కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ, అన్ని అనుబంధ నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 11,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని ఇంటర్మీడియట్



జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్నటువంటి ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి నమాజులో పాల్గొని సోదరులకు ముస్లిం సోదరులతో కరచాలన చేసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్–ఉల్–ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు. సత్య,నిష్ట, ధర్మాచరణ, దానధర్మాలు, ఉపవాస దీక్షలతో పవిత్రంగా రంజాన్ మాసం ముగిసి.. ఈదుల్ ఫితర్ ను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులు అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువత డ్రగ్స్‌కి బానిసలవ్వొదు

## జాగృతి కళాబృందం



వేలేరు ఏప్రిల్ 08 సూర్య న్యూస్: జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రాత్రి 7:00 గంటల సమయం లో వేలేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోడషపల్లి గ్రామంలో చదువు,రోడ్డు ప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, సిసి కెమేరాలు,మరియు గుట్కా,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలపై మేజిక్ షో, తల్లి తండ్రులను మంచిగ చూసుకోవాలని,తదితర అంశాలపై పాటల ద్వార, మరియు సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శిస్తు 1930 సైబర్ టోల్ నంబర్ గురించి చెప్తూ ప్రశాంత వాతావరణాలో ఎన్నికలు జరుపుకోవాలని ఎటువంటి గొడవలు పెట్టుకోవద్దని పాటల ద్వార వివరించారు. ఈ కార్యక్రమానికి వేలేర్ కానిస్టేబుల్ సుందర్ రాజ్ హోంగార్డు సంపత్ కళాబృందం ఇంచార్జి ఉమెన్, ఏ ఎస్ ఐ శ్రీమతి నాగమణి సభ్యులు,హెచ్ సి విలియమ్, వెంకటేశ్వర్లు పి సి రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్రాజ్, చిరంజీవి,మరియు గ్రామ ప్రజలు మొత్తం 200 మంది పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ఆత్మకూర్ ఏప్రిల్ 11, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని జ్యోతిరావు పూలే దంపతుల చిత్రపటానికి పూల మాలలు వేస్తూ పండ్లు మిఠాయిలు పంపిణీ చేసుకొని జ్యోతిరావు పూలే జయం తి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వాది బహుజన ఉద్యమకారులు పెరుమాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తను చదువు నేర్చుకుని తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి ఈ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దినారని దేశంలో మొట్టమొదలు విద్యాలయాలు నిర్మించి స్త్రీలకు పేద మధ్యతరగతి ప్రజలకు విద్య లభించింది అంటే అది పూలే దంపతుల ప్రత్యేక శ్రద్ధ వలన సాధ్యం అయినదని తెలిపారు. జ్యోతిరావు పూలే ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని మనకు విద్య నేర్పిస్తుంటే అగ్రవర్ణ బ్రాహ్మణులు అనేకసార్లు పూలే దంపతుల పైన దాడులు చేయుచు పూలే దంపతులను అనేకమార్లు అవమానపరిచరని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంగె మంద రాజు, కొమ్ముల ప్రభాకర్ ,మందా చంద్రమోహన్ ,పెరుమాండ్ల అనిత, పెరుమాండ్ల స్వీటీ, పెరుమాండ్ల శాన్వి, వెల్మకంటి కృపాకర్, ఉపాధ్యాయులు వందే శ్రీనివాస్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆకుల తిరుపతి, కొమ్ము రాణి, సముద్రాల సాంబయ్య పిల్లలు మహిళలు విద్యార్థిని విద్యార్థులు మొదలగు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గుగులోతు భీమా నాయక్



కురవి ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య):లంబాడి హక్కుల పోరాట సంఘం నూతన రాష్ట్ర వ్యవస్థాపక అధ్య క్షుడిగా గుగులోతు భీమా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బుధవారం హనుమకొండ జిల్లాలోని గిరిజన భవన్ లో జరిగిన రాష్ట్ర ప్లీనరీ సమావేశాల్లో 33 జిల్లాల ప్రతినిధులు హాజరవ్వగా ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ జిల కర శ్రీనివాస్ గారు హాజరై ప్రసంగించారు.. అనంతరం జిలకర శ్రీనివాస్ గారు సంఘం రాష్ట్ర కమిటీని ప్రతిపా దించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి గ్రామానికి చెందిన భీమా నాయక్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఎన్నిక అవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు.గత 27 సంవత్సరాల నుండి గిరిజనుల సమస్యలపై, రైతుల సమస్యలపై, ప్రజా సమస్యలపై , లంబాడీల హక్కుల కోసం నిరంతరం రాజులేని పోరాటాలు నిర్వహిస్తూ, ఎన్ని ఒడిదుడు కులు ఎదురొచ్చినా, ఎన్ని అడ్డంకులు వచ్చినా, విమర్శలు వచ్చి న అన్నిటిని దాటుకొని తను నమ్ముకున్న సిద్ధాంతమే ఊపిరిగా అంచెలుఅంచెలుగా ఎదిగిన నేత భీమా నాయక్ అన్నారు... విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ లో బాధ్యతలు నిర్వహించి, అనంత రం సిపిఎం పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా పనిచేసి, వామపక్ష భావజాలం అలవర్చుకొని రాజకీయాలలో అనేక అవకాశాలు వచ్చిన వదులుకొని, ప్రజల సమస్యలు,గిరిజనుల సమస్యలు పోవాలంటే పోరాటాలే ఏజండా అని, నిరంతరం ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమని అన్నారు .భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా సమరసిల పోరాటాలు నిర్వహిస్తానని, ఎక్కడ అన్యాయం జరిగేతే అక్కడ నిలుస్తామని , లంబాడీల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తానని భీమా నాయక్ తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): భవిష్యత్ తరాలకు స్ఫూర్తి కల్పించిన మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో ఎంసిపి ఐయు పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని ఎంసిపి ఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిత్యం శ్రమించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. అందరికి సమానమైన విద్య అందించాలని పోరాడారని ఎన్నో అవమానాలను ఆటుపోట్లను తట్టుకొని తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని ఎన్నో విద్యాసంస్థలను, ఆశ్రమాలను స్థాపించి అందరికి విద్యను అందించారన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల కోసం పోరాడారని గొప్ప సంఘ సంస్కర్త సామాజిక వేత్త కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి మహనీయుడిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు, అశోక్, స్రవంతి, భవాని, సాంబయ్య, కలమ్మ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ (11) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని నంది విగ్రహం దగ్గర బీసీ సంక్షేమ సంఘం అయినవోలు మండల అధ్యక్షుడు అమరావతి రవి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పూలే నినాదాలతో నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమం లో అమరవాది రవి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది పూలే అని అన్నారు, సామాజిక ఉద్యమాల మార్గ దర్శి జ్యోతిరావు పూలే సామాన్య ప్రజల సంక్షేమం కోసం చదువు యొక్క ఔన్నత్యాన్ని చాటి చదువు లేనిదే జ్ఞానం లేదు జ్ఞానం లేనిదో పురోగతి లేదు అనే సాహిత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో ఎన్నో ఉద్యమాలు చేసి మహిళల కోసం భారత దేశంలోని మొదటి సారిగా మహిళల కోసం పాఠశాలను ఏర్పాటు చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు ,ఈ కార్యక్రమంలో ఒంటిమామిడిపల్లి మాజీ ఉప సర్పంచ్ కొట్టం రాజు, మాజీ ఎంపిటిసి పెండ్లి తిరుపతి, అయినవోలు గౌడ సంఘం నాయ కులు కోట నరసయ్య , మాజీ ఎంపీటీసీ బొల్లెపల్లి మధు, తండ వెంకన్న ,కుమ్మరి సంఘం నాయకులు అమరవాది సారంగపాణి ,పాలకొండ రమేష్, తీగల లక్ష్మణ్ గౌడ్, పట్టపురం ఎల్ల గౌడ్, ఆడెపు నరేష్, రాజారపు రాజ్ కుమార్, తోపాటు బీసీ సంఘ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## సిపిఐ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

### సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి నల్లుసుధాకర్ రెడ్డి



కురవి ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ (సూర్య): వివక్షత ,అణిచివేత పై ఆనాటి ప్రజలను చైతన్యం చేసిన విప్లవ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం సిపిఐ కొరవి మండల సమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి 18 వ శతాబ్దంలోనే అక్షరంతోనే అణగారిన వర్గాలలో చైతన్యం వస్తుందని అనేక పాఠశాలలను నెలకొల్పిన గొప్ప వైతాళికుడు పూలే అని 'సత్యశోధక్' అనే సంస్థతో సామాజిక అసమాన తలపై అనేక ఉద్యమాలను నడిపిన గొప్ప విప్లవ వైతాళికుడు పూలే అని, వారి ఆలోచన విధానాన్ని, భావజాలాన్ని నేటి తరం ప్రచారం చేసి ఆచరించాలని అప్పుడే అసమానతలు లేని సమాజ స్థాపన జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కన్నే వెంకన్న, బూర్గుల కృష్ణ ,వీరభద్రం, పాక రజిత ,వీరభద్ర, లక్ష్మమ్మ, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్



మరిపెడ,ఏప్రిల్ 11,మేజర్ న్యూస్(సూర్య):పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల అనంతరం గురువారం ఈద్ ఉల్ ఫితర్ ను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్ సందర్భంగా ఉదయాన్నే ఫజర్ నమాజ్ ద్వారా ప్రాంభించి అనంతరం ముస్లిం సోదరులంతా ఈద్గాకు చేరుకుని పవిత్ర ప్రార్థనలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా నమాజ్ పూర్తి ఐయ్యాక, సమస్త జీవకోటికి శుభం కలగాలని, రానున్న రోజుల్లో ప్రజలంతా కలిసి మెలిసి, సుఖ సంతోషాలతో తులతుగాలని, అన్ని వర్గాల్లో ఆనందం వెల్లి విరియాలని దువ చేశారు. దువా ముగిశాక అందరూ అలయ్ బలయ్ చేసుకుని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మత సామరస్యానికి ప్రతీకగా 'రంజాన్' ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ మత సామరస్యానికి ప్రతీకగా 'రంజాన్ ఈద్ నిలుస్తుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోరంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం ఈద్గా వద్ద ప్రార్థనలో పాల్గోని ముస్లిం సోదరలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, ఒంటి కొమ్ము యూగేందర్ రెడ్డి, రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,అఫ్జల్, రాంలాల్, అంబారిష తదితరులు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కు శుభాకాంక్షలు తెల్పిన ఎమ్మెల్యేటియూడబ్ల్యూ జె ఐజెయూ మరిపెడ మండల అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ సత్తార్ పాషా కు ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రు




నాయక్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఈద్గా వద్దకు ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,యాకుబ్ పాషా ఉన్నారు.



## అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా, మసీదుల వద్దకు చేరుకున్నారు. అనంతరం అక్కడ మత పెద్దలు ఖురాన్ లోని ప్రవచనాలను ఉపదేశించారు. తదనంతరం ముస్లింలు తమ ఆరాధ్య దైవమైన అల్లాను స్మరించుకుంటూ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక నమాజ్ ను చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పేదలకు, బంధువులకు జకాత్ పేరిట దుస్తులు, డబ్బులు, పాయసాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మజీదే మహమ్మదీయ మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయ్యూం, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, ఇమామ్ మహమ్మద్ ఎజాస్, సదర్ షేక్ యాకుబ్ పాషా, మహమ్మద్ బషీర్, మహమ్మద్ అబ్దుల్ వహీద్, జావిద్, హాజీ పాషా, మహమ్మద్ నిజాముద్దీన్, భాష, అంకుస్, వలి, హయాజ్, ఖయాజ్, యాకుబ్ పాషా, మహబూబ్ పాషా, వసిం అక్రమ్, షరీఫ్, అన్వర్, జాను, సమీర్, బబ్లు, ఆసిఫ్, రజాక్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చేతి కందిన మొక్కజొన్న దగ్ధం...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో చేతికి అందిన మొక్కజొన్న దగ్ధమైన సంఘటన మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన భూక్య ఈర్య, శంకర్, తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి చెందిన ఆరోగ్యం అనే రైతులు తిమ్మరాయిని పహాడ్ గ్రామ శివారులో భూమిని కౌలుకు తీసుకొని మూడున్నర ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేసి సాగు చేశారు. ఓ రైతు తన భూమిలోని మొక్కజొన్న చొప్పకు నిప్పు పెట్టాడు. దీంతో మంటలు వ్యాపించడంతో కోసి కుప్పలుగా పోసిన మొక్కజొన్న పంటలకు అంటుకున్నాయి. దీంతో మొక్కజొన్న కంకులు మొత్తం కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.2 లక్షల 50 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఈర్య, శంకర్, ఆరోగ్యంలు ఆవేదనతో తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



తొర్రూర్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా తొర్రూర్ బస్టాండ్ వద్ద గల విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించనైనది తదుపరి జరిగిన సమావేశానికి కమిటీ కోఆర్డినేటర్ దళిత రత్న సోమవారం ఐలయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తొర్రూర్ మున్సిపల్ .చైర్మన్. మంగళపల్లి. రామచంద్రయ్య, స్థానిక జడ్పిటిసి .మంగళపల్లి. శ్రీనివాస్, మాట్లాడుతూ పూలే గత 100 సంవత్సరాల క్రితం ఈ దేశంలో అసమానతలకు కులవివక్షతలకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేసి సమాజంలో అసమానతలకు గురి అవుతున్న వర్గాలను చైతన్యం చేసినారని అన్నారు. ఈ అసమానతలు వివక్షతలను రూపుమాపడం కొరకు విద్య అవసరమని ఆ విద్యను దళిత బహుజనులకు అందే విధంగా తను తన భార్య అయిన సావిత్రిబాయి పూలే గారలు ఎన్నో కష్టాలను అవమానాలను వివక్షతను భరించి విద్యను ఆ వర్గాలకు బోధించిన మహానుభావులు. అని కొనియాడారు .వారి ఆదర్శ అంశాలను అమలు చేయాలని వారి ఆశల కోసం ఈ సమాజం తన వంతుగా పనిచేయాలని కోరారు. ఇంకా ఇట్టి సమావేశంలో వివిధ రాజకీయ కుల ఉద్యోగ సంఘాల నాయకులు అయినా తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి ,మహంకాళి. బుచ్చయ్య, తిరుపతిరెడ్డి ,కుర్ర. శ్రీనివాస్ ,బుధారపు .శ్రీనివాస్, కిషన్ నాయక్, రాయిశెట్టి. వెంకన్న , ఉపేందర్ ,కొత్తపెల్లి. రవి, సుంచు. సంతోష్ ,లింగాల. వెంకటనారాయణ గౌడ్ ,నకర కంటి. కొమురయ్య, నకిరేకంటి.వెంకన్న ,ఈశ్వర్, రాజశేఖర్ ,జల గం .శేఖర్, దొంగరి .శంకర్, సోమదాసు. సోమయ్య, మల్లయ్య, రాయిశెట్టి .యాకేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సూపర్ లగ్జరీలో వేడినీళ్ళే గతి

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ సూర్య: అసలే సురసురలాడే మండుటెండలు.. ఎండన పడి వచ్చిన వారికి వేడివేడి నీరు తాగడానికి ఇస్తే... ఆర్టీసీ బస్సుల్లో సరిగ్గా ఇదే జరుగుతుంది. ఇస్తున్న నీరు ఏమైనా ఉచితంగా ఇస్తున్నారా అంటే అదీ లేదు. ప్రతి టిక్కె అదనపు బాదుడు ఉండనే ఉంది. సుదూర పాంతాలకు వెళ్లే సూపర్ లగ్జరీ, డీలక్స్, గరుడ, రాజధాని, లహరి లాంటి బస్సుల్లో ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం అని చెబుతూ తమ సొంత బ్రాండుతో తయారు చేసిన అరలీటరు జీవా నీరు ప్రతి ప్రయాణికుడికి ఒకటి చొప్పున అందిస్తోంది. అంతవరకు బాగానే ఉన్నా... వేసవిలో నీటిని తాగాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. ఎండలో వచ్చిన ప్రయాణికులు బస్సు ఎక్కగానే నీటి సీసాను చూసి హమ్మయ్యా అని తీసుకుని తాగడమే ఆలస్యం.. మొదటి గుటకలోనే కాచిన నీటిమాదిరి వేడి తగిలేసరికి మింగలేని, కక్కలేని పరిస్థితి. కనీసం బయట కొనుక్కుందామన్నా బస్సు టికెట్ ధరలో కలిసి ఉంటోంది. దీంతో ప్రయాణికులు నీటి సీసాలు తీసుకున్నప్పటికీ అవి వేడిగా ఉండటంతో ఒక్క గుటక తాగి సీసాలను బస్సులోనే పారేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి ఆయా బస్సులు మొదలయ్యే పాయింటులో చల్లని నీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి




ఇనుగుర్తి ఏప్రిల్ 11 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న (108)ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి రామ్ సలీం, కోశాధికారి గోపందాస్ కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దీకొండ వెంకన్న, గుజ్జునూరి బాబురావు,బొబ్బిలి మహేందర్ రెడ్డి, పింగిలి శ్రీనివాస్, బేతమల్ల చంద్రయ్య,పప్పుల వెంకన్న (టీచర్), గండు నాగన్న, పరుపాటి రాజేందర్, మలిశెట్టి శ్యామ్, చిన్నాల కట్టయ్య, గుజ్జునూరి వెంకన్న, కొట్టం మహేందర్ రెడ్డి,కర్ర నరసింహారెడ్డి, కూటికంటి మధు, మల్లెపాక రమేష్, బూర రజిని, ఎలమద్రి ప్రభాకర్, ఎర్రం విజయ్, బూర రాజేష్, ఎర్రం ఐలయ్య, చిదురు రాము, బేతమల్ల మనోజ్, కౌంటం దివాకర్, రంజిత్, సంతోష్ నాగేల్లి మురళి,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లింలకు దుస్తుల పంపిణీ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నిరుపేద ముస్లింలకు మజీదే మహమ్మదీయ మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయ్యుం, మసీదు ఇమామ్ మహమ్మద్ ఎజాస్ లు దుస్తులను పంపిణీ చేశారు. హనుమకొండ కు చెందిన మహమ్మద్ యాసిన్, హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ గౌస్ లు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిరుపేద ముస్లిం కుటుంబాలకు 30 చీరలు, 20 లుంగీలను అందించారు. వాటిని నిరుపేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు



కాటారం, ఏప్రిల్ 11, మేజర్ సూర్య న్యూస్: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని కాటారం, వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నమే రంజాన పర్వదినం అని అన్నారు. ప్రతి సంవత్సరం హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు..ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎంపిటీసీ తోట జనార్ధన్, యూత్



కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, కొట్టే ప్రభాకర్ ,కాటారం ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ అమీర్, కో ఆప్షన్ సభ్యుడు అజీజ్, ముస్లిం సోదరులు చోటే మియా, రహూఫ్ పాషా , నసిర్, జానీ, బాబర్ ,ఎస్ కే బాజీ, సర్దార్ , ఎస్కే అన్వర్, ఎస్ కే పాష, జమీర్, ముబీన్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం చేరిన రాములోరి తలంబ్రాలు



ఏటూరునాగారం. ఏప్రిల్ 11. మేజర్ న్యూస్ సూర్య: భద్రాదిలో కొలువై ఉన్న భద్రాచలం రాములవారి నుంచి ఏటూరునాగారం మండల కేంద్రంలోని, ఇతర గ్రామాల్లో ఉన్న రామాలయాలకు తలంబ్రాలను అక్కడి ఆలయ నిర్వాహకులు గురువారం పంపిణీ చేశారు. ఏటూరునాగారం రామాలయం కమిటీ చైర్మన్ మోడెం రమేష్, అడహక్ కమిటీ సభ్యులు బాలోజీ బ్రహ్మం, అలువాల శ్రీనివాస్, అర్చకులు యల్లా ప్రగడ నాగేశ్వర్రావు శర్మలను వాటిని ఏటూరునాగారం క్రాస్రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయానికి తరలించారు. ఇక్కడి నుంచి శ్రీరామ నవమి ఒక రోజు ముందు మేళతాళాలతో తలంబ్రాలను రామాలయానికి చేర్చనున్నట్లు ఆలయ చైర్మన్ రమేష్ తెలిపారు. అంతేకాకుండా మండలంలోని రామాలయాలకు కూడా ఈ తలంబ్రాలను పంపిస్తున్నట్లు రమేష్ వెల్లడించారు. ఈనెల 16వ తేదీన జరగబోయే తలంబ్రాల ఊరేగింపు కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

# సమానత్వం కొరకు పోరాడినమానవతా మూర్తి జ్యోతిరావు పూలే

నెల్లికుదురు ఏప్రిల్ 11మేజర్ న్యూస్(సూర్య): సమాజంలో సమానత్వం కోసంపోరాడినగొప్ప మానవతా మూర్తి జ్యోతిరావు పూలేఅని మండల నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ దేశంలోఅట్టడుగు అణగారిన వర్గాలవిముక్తికిజీవితకాలం పోరాటం చేసిన మొట్టమొదటి వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు.మానవ హక్కులు కల్పించిన మహనీయుడు, సామాజిక మానవత్వం కోసం యుద్ధం చేసినవైతాళికుడు,సమాజాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసిన తొలి సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోమాల మహానాడు జాతీయ కార్యదర్శిఅశోద భాస్కర్,మండల అధ్యక్షులు కారం ప్రశాంత్,ఎమ్మార్పీఎస్రాష్ట్ర నాయకులు గుండెపాకఉప్పలయ్య,సర్పంచ్ యాదగిరి రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్,టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,నాయి బ్రాహ్మణ సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మనేందర్,కాంగ్రెస్ ఓబీసీమండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,మండల కో ఆప్షన్స్ సభ్యులు ఎం.డి రెహమాన్,రజక సంఘం మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య,నాయకులుపెరుమాండ్ల తిలక్,వెన్నం క్రాంతి రెడ్డి, వీరారెడ్డి, నరేందర్ రెడ్డి,పులి రామచంద్రు,పెరుమాండ్ల శివ



సాయి గౌడ్,సంజీవ,ఆకుల ప్రభాకర్,దాసరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి

ఆత్మకూరు :ఏప్రిల్ 11, (సూర్య న్యూస్): మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ జరుపుకుంటారని మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. గురువారం మండలంలోని గుడెపాడు గ్రామానికి చెందిన మాజీ కోఆప్షన్ మెంబర్, తెలంగాణ ఉద్యమకారుడు, బాబుమియా (చిరు) తన నివాసంలో రంజాన్ పండుగ విందును అందించారు. ఈ కార్యక్రమానికి సిరికొండ మధుసూదనాచారి, ఏసీపి శివరామయ్య, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ మాట్లాడుతూ తొలుత మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. బాబు మియా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, అదేవిధంగా అన్ని మతాలను కలుపుకుపోయి అందరిలో ఒక్కడిగా కలిసి ఉండే వ్యక్తిత్వం చిరంజీవికి ఉందన్నారు. గత నెల రోజుల నుండి ఉపవాస దీక్షలు చేసి నేడు రంజాన్ పండుగతో దీక్ష ముగించే పవిత్రమైన మాసంగా ముస్లిం సోదరులు భావిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా రంజాన్ వేడుకలు

స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్ 11,మేజర్ న్యూస్(సూర్య): రంజాన్ పండుగను పురస్కరించు కుని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివి జన్ కేంద్రంలో,కొత్తపల్లి,తా టికొండ గ్రామాల్లోని ఈద్గాలో ముస్లిం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొక్కరు అలాయ్ బలాయ్ తీసు కుని మత సామరాస్యాన్ని కోరుకుంటూ ప్రజలందరూ సుఖశాం తులతో ఉండాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎండి దస్తగిరి,కమరుద్దీన్ ,జానిపాషా ,,మహమూద్ అలీ,ఖలీమ్,మసూక్ ,ఖాజామోహినుద్దీన్,యాకుబ్ పాషా,జానిపాషా, మహ బూబ్ అలీ,చౌక త్ అలీ,రహముల్ల,సత్తార్, అఫ్జల్, సయ్యద్ ఇస్సాక్,మగ్దుమ్ అలీ,సబ్దార్ అలీ,సయ్యద్ ఆయాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ చెన్నారావుపేట మండల కమిటీ ఎన్నిక




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని నెంబర్ వన్ కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్, వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి వక్కల కుమారస్వామి, రాష్ట్ర నాయకులు, దళిత రత్న వడ్డూరి కుమారస్వామి, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆకులపెల్లి ఉప్పలయ్యల ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పానుగంటి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా చిలువేరు యాకోబ్, ప్రధాన కార్యదర్శిగా మైదం మాణిక్యం, కార్యదర్శిగా కల్లెపాక ఎల్లస్వామి, అధికార ప్రతినిధిగా అబ్బదాసి భాస్కర్, కార్యదర్శిగా మాదాసి శంకర్, మహిళా మండల అధ్యక్షురాలిగా మాదాసి లత, ఉపాధ్యక్షురాలిగా పైస రజిత, మట్టెవాడ రజిత, మంజుల, తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే

## 197వ జయంతి వేడుకలు



కాటారం, ఏప్రిల్ 11, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బహుజన సమాజ్ పార్టీ కాటారం మండల మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను పురస్కరించుకుని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పిం చారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు మాట్లా డుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాలకు అభ్యున్నతి కొరకు , విద్యాభివృద్ధి కోసము కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియా డారు. సమాజంలోని ప్రజలందరూ మహనీయుల ఆలోచన విధా నంలో నడవాలని బొడ్డు రాజబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాటారం బి.ఎస్పి మండల ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా, నాయకులు మెట్టు పురుషోత్తం , ప్రజా సంఘాల నాయకుడు బాపు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మొగుళ్లపల్లి ముత్తమ్మకు ఘన నివాళి

### కామ్రేడ్.తమ్మెర విశ్వేశ్వరరావు,

### సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు



తొర్రూరు మండలంలోని, వెంకటాపురం గ్రామానికి చెందిన శ్రీమతి మొగు ళ్లపల్లి ముత్తమ్మ ,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు మృతి చెందినారు .ఈ విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు, ఏ.ఐ.టీ.యూ.సీ. జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఓమ బిక్షపతి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఘనపురం లక్ష్మణ, అమ్మపురం గ్రామ సిపిఐ పార్టీ నాయకులు పబ్బోజు.ఏకాంత చారి, వెంకటాపురం గ్రామ మాజీ సర్పం చ లింగన్న గౌడు తదితరులు ముత్తమ్మ మృతదేహానికి ఎర్రజెండా కప్పి, పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు కొండపల్లి గోపాల్ రావు , నాయకత్వంలో, మొగుళ్ళ పల్లి మల్లయ్య , పురుషోత్తం తదితరులు వెంకటాపురం గ్రామానికి చెందిన వ్యక్తులు రజాకారులకు వ్యతిరేకంగా పోరాడి, జాల్నా జైలులో జైలు జీవితం గడిపిన వ్యక్తులు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని, తెలంగాణ ప్రజలకు నైజాం నవాబు నుండి విముక్తి పొందాలని, నైజాం నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి మొగుళ్ళపల్లి మల్లయ్య, ముత్తమ్మ లు.ఆనాటి సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంత విముక్తి చెందడం జరిగింది .అటువంటి పోరాట యోధురాలు మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు.

# కాంగ్రెస్ బిజెపి మాటలు నమ్మి మోసపోవద్దు

## తెలంగాణలో అన్ని స్థానాలు గెలుస్తాం
## మహబూబాద్ ఎంపీ మాలోతు కవిత

ఏటూరునాగారం. ఏప్రిల్ 11. మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా అద్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మీరు నన్ను అశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీతో ప్రజాపాలన సవ్వయంగా సాగిందని, ములుగు జిల్లాను తెచ్చుకున్నామని, 337 ఎకరాల్లో గిరిజన యూనివర్సిటీ తెచ్చామని, మెడికల్ కళాశాలను కేసీఆర్ దయతో నెలకొల్పుకున్నామన్నారు. గత ఎన్నికల్లో ఓటర్లు నమ్మి మోసపోయి ఓటు వేసినందుకు బాధపడుతున్నారన్నారు. 420హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 120 రోజుల పాలనాలో ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చలేక పోయిందని కవిత అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గద్దెనెక్కడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇస్తామని చెప్పి 100 రోజుల పరిపాలనలో కొన్ని గ్యారెంటీలు ఇచ్చి మిగతావి ఇవ్వకుండా పబ్బం గడుపుతున్నారు. దీంతో ప్రజలలో నమ్మకం కోల్పోయిందన్నారు. గ్రామాలలో కరెంటు కోతలతో పంటపొలాలు ఎండిపోతున్న పరిస్థితి ఉందన్నారు. రైతుల ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్నాయి. పెంచుతానన్న పెన్షన్ లు పెంచకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ లే ఇస్తున్నారు. అంతేకాకుండా రైతులకు రైతు భరోసా హామీతో రైతులను మోసం చేసి రైతుబంధునే విడుదల చేసి అది కూడా ఎకరాలలో కాకుండా గుంటలలో ఇచ్చి అన్నదాతను మోసం చేశారన్నారు. చనిపోయిన రైతుకు పది రోజులలోపే రైతు భీమా కింద ఐదు లక్షలు అందజేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదన్నారు. మహాలక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన యువతులకు, మహిళలకు నెలకు రూ.2500లు రూపాయాలు ఇస్తానని హామీ ఇచ్చారు అవి నెరవేర్చలేకపోయారన్నారు. కరోన కష్టకాలంలో రాష్ట్రంలో నిధులు లేకున్నా అప్పు తెచ్చి మరీ రాష్ట్ర ప్రజలను కన్న తండ్రిలా చూసుకున్నారన్నారు. రైతులకు బ్యాంకులలో ఉన్న రుణాలు చెల్లించుకుని రండీ డిసెంబర్ 9 న రెండు లక్షలు తీసుకెల్లండి అని మోసపూరిత హామీలు మాటాలు సీఎం రేవంత్రెడ్డి మాట్లాడరన్నారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక అభివద్ధి పనులు చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని అన్నారు. సీఎం కేసీఆర్ చొరవతోనే జిల్లాల ఏర్పాటుతో పాలన సులభతరం అయ్యిందని వాపోయారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.



### రంజాన్ శుభాకాంక్షలు

మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మినర్సింహారావులు వలిబాబా, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్త వలిబాబా ఇంటికి వెళ్లి విందును అస్వాదించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీటీసీ జాడి లక్ష్మినారాయణ, కాకులమర్రి ప్రదీప్రావు, మండల అధ్యక్షుడు సునీల్కుమార్, నాయకులు మల్లారెడ్డి, పోరిక గోవింద్నాయక్, తాటి కష్ణ, మాదరి రామయ్య, దుర్గం రమణయ్య, కూనూరు మహేష్, ఖాజాపాషా, కూనూరు అశోక్, ఈసం స్వరూప, తూరం పద్మ, సప్పిడి రాంనర్సయ్య, ఎజాజ్, రామకష్ణ, కిరణ్, చంద్రబాబు, అల్లి శ్రీనివాస్, దొడ్డ కష్ణ పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటాం

### పరకాల మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ శనగరపు రజిని నవీన్



పరకాల, ఏప్రిల్ 11, సూర్య న్యూస్: పరకాల మున్సిపల్ కార్మికురాలిపై చేయి చేసుకొని కులం పేరుతో దూషిస్తూ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తు లపై చట్ట రిత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని , కార్మికులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటామని పరకాల మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ శనగరపు రజిని నవీన్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్మికురాలి పై జరిగిన దాడికి నిరసనగా కార్మికులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్మికులకు న్యాయం జరిగేందుకు అవసరమైతే భవిష్యత్తు కార్యచరణలో పాల్గొంటామని పేర్కొన్నారు. తక్షణమే మున్సిపల్ సిబ్బందికి దాడి చేసిన వ్యక్తులు బహిరంగ క్షమాపణ చెప్పాలని, విధులకు ఆటంక పరిచి కార్మికురాలిపై దాడి చేసి కులం పేరుతో అవమానపరుస్తూ దూషించిన వారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి యాక్ట్ కేసు నమోదు చేసి భ విష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన ఏ పోరాటానికైనా చేసేందుకు సిద్దంగా ఉన్నామని కౌన్సిలర్ శనగరపు రజిని నవీన్ అన్నారు.

## ఫైనాన్స్ వ్యాపారులపై పోలీసుల ఉక్కు పాదం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 11 మేజర్ న్యూస్: భూపాలపల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వడ్డీ వ్యాపారాలు నడుపుతున్న వ్యక్తులపై భూపాల పల్లి పోలీసులు ఉక్కు పాదం మోపారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ వసూలు చేస్తూ, సామాన్యులను ఇబ్బంది పెడుతున్న వ్యాపారులపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో బుధవారం రాత్రి జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవ్ పూర్ లో ఏకకాలంలో పలు అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారుల ఇల్లు, కార్యాలయాలపై భూపాలపల్లి, కాటారం డిఎస్పీల ఆధ్వర్యంలో 12 బృందాలతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 193 ప్రామిసరీ నోట్లు, 93 ఏటీఎం కార్డులు, 61 ఖాళీ చెక్కులు, 28 బ్యాంకు పాసు బుక్కులు, 109 బ్యాంకు చెక్కులు, 13 బాండ్ పేపర్లు, 11 పట్టా పాస్ బుక్కులు, రూ.3,71 240 స్వాధీనం చేసుకొని, 12 మందిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పేద ప్రజల నుండి అధిక వడ్డీ వసూలు చేసే అక్రమ వ్యాపరుల పై కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదుతో పాటు తగిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక కొందరు బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఎస్పీ పేర్కొన్నారు. అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీ ద్వారా, అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ అన్నారు. బాధితులు వడ్డీ వ్యాపారుల వివరాలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు



గోప్యంగా ఉంచడంతోపాటు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు. అలాగే ప్రజలు అనుమతులు లేని వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులను నమ్మవద్దని కోరారు. ఈ దాడుల్లో భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, మహదేవ్పూర్, ఇన్స్పెక్టర్ లు దొమ్మాటినరేష్ కుమార్, నాగార్జున రావు, రాజేశ్వర్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవీందర్, భూపాలపల్లి కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



## ఈద్గాలో సామూహిక ప్రార్థనలు

### ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు

పరకాల, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్: పరకాల పట్టణం, మండలంలో గురువారం రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం నెల వంక కనపించడంతో మస్లింల ఉపవాసానికి తెర పడింది. పేదా, సాదా అనే తేడా లేకండా ముస్లిం సోదరులు పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలో సామూహిక ప్రార్థనలు నిర్వహిం చారు. ఒకరికొకరు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా రామకృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యా డ శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.





### ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న బీఆర్ ఎస్ నేతలు...

పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఈద్గాలో బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మడికొండ శ్రీను, దగ్గు విజేందర్ రావు, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్,, శనిగరపు రజని నవీన్ , పంచగిరి శ్రీను, దామెర మొగిళి, నక్క చిరంజీవి, బండి రమేష్ , ఏకు సుభాష్, బొచ్చు కర్ణాకర్ , తెలంగాణ కమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు మార్గాల్లో నడవద్దు

### మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్



వరంగల్ టౌన్, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్: యువత చెడు మార్గాల్లో నడవద్దని మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు. గురువారం వరంగల్ వర ్ధన్నపేట నియోజకవర్గం 14 డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం అభిలాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా అడుప మహేష్ హాజరైన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర అడుప మహేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు గంజాయి తో పాటు చెడు మార్గంలో వెళ్ల వద్దని అన్నారు. ఇట్టి విషయంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సిపి ఆదేశాల అనుసారంగా పాటించాలని తెలిపారు. సమావేశంలో సౌరం చిన్ని, సహాయ కార్యదర్శి కోగిల సుధాకర్, టోని, రాజు , సత్యం, శైబాజి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందిపై దాడి హేయమైన చర్య

### బిఆర్‌టియు జిల్లా నాయకులు నక్క చిరంజీవి



పరకాల, ఏప్రిల్ 11, సూర్య న్యూస్: పరకాల పట్టణంలోని 20వ, వార్డులో బుధవారం విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికురాలు మంచినీళ్లు అడిగిన పాపానికి కులం పేరుతో దూషిస్తూ మీరు మా ఇంటి లోపలికి వస్తారా అంటూ అవమాన పరుస్తూ విచక్షణారహితంగా దాడి చేసిన కుటుంబంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిఆర్ టి యు జిల్లా నాయకులు నక్క చిరంజీవి డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్మికులు తమపై జరిగిన దాడికి నిరసనగా విధులు బహిష్కరించి న్యాయం కోసం పోరాడుతున్న వారికి అండగా ఉంటామని, ప్రజలు ప్రజాతంత్ర వాదులు మేధావులు దళిత బహుజనలు, తమకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకూడదు అనుకుంటే ప్రతి ఒక్కరు మద్దతు తెలుపుతూ ప్రతికటించాల్సి అవసరం ఉందని అన్నారు. కార్మికులు అధైర్య పడద్దని ఐక్యమత్యంతో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని మన ఐక్యతే విజయానికి ఒక నాంది అవుతుందని తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఎవరికీ బానిసలు కాదని బాధ్యతతో కూడిన కార్మికులని వారిని కొంతమంది ప్రజాప్రతినిధులు సొంత ఇళ్లల్లో పనులకు పెట్టుకోవడం దుర్మార్గమని అన్నారు. అలాంటి చర్యలను కూడా ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్మికురాలికి జరిగిన అన్యాయంపై చట్టరీత్యా చర్యలు తీసుకునే వరకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం నేటి యువతకు ఆదర్శం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం నేటి యువతకు ఆదర్శమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా హన్మకొండ ములుగు రోడ్డులో పూలే విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులుఆర్పిం చారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని అన్నారు. సమసమాజ స్థాపనకు కృషిచేసిన గొప్ప మహినీయుడని అని తెలిపారు. అట్టడుగు ప్రజలను అంటరాని వారిని విముక్తి చేయడానికి నిరంతరం కృషిచేసిన జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## తేనేటి విందుకు హాజరైన ఇందిర

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్11,మేజర్ న్యూస్(సూర్య): ముస్లిం సోదరులు పవిత్ర పండుగరంజాన్ ను పురస్కరించుకుని గురువారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని శివునిపల్లి గ్రామంలో ఎన్ ఎస్ యు ఐ ఇంచార్జ్ జానిపాషా స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర పాల్గోన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తుందని పేర్కోన్నారు. అతి పవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి,అందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని అన్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిచుకోవడం హర్షణీయమన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం పరామర్శ



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్11,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన లింగనబోయిన పెద్ద సోమయ్య చిత్ర పటానికి,అలాగే పామునూరు గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఇనుగాల రాజిరెడ్డి తండ్రి ఇనుగాల వీరారెడ్డి చిత్రపటాలకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం పూల మాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశం

**మండల పార్టీ అధ్యక్షులు సిలువేరు కరుణాకర్**



నర్సింహుల పేట ఏప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ నిర్వహించే బూత్ స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు కర్ణాకర్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. కరుణాకర్ మాట్లాడుతూ త్రీ మెన్ కమిటీ మీటింగ్ ఈ నెల 13 న జిల్లా కేంద్రంలోజరుగుతుందన్నారు.కావున పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయాల్సిందిగా మండల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు సూచించారు.అనంతరం మండల కమిటీ నీ పూర్తి స్థాయిలో ఎన్నుకోవడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్స్ ౹ా.సత్యనారాయణ రెడ్డి౹. వెంకటేష్,ఎ. సీతారాములు, దాసరి అంజి, జనరల్ సెక్రెటరీ జి.రమేష్, సూరబోయిన సతీష్, మెరుగు యాకన్న, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ సూరబోయినసందీప్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూరబోయిన సతీష్, సందీప్,గండి రమేష్ , మెరుగు యాకయ్య, మెరుగు నగేష్, నెలకూర్తి సత్య నారాయణ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడిస్తేనే దేశానికి రక్షణ




## ఉమ్మడి వరంగల్ జిల్లాకు బీజేపీ ద్రోహం

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

### వామపక్షాల ఆద్వర్యంలో జిల్లా సదస్సు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్: రాజ్యాంగం రక్షింపబడాలన్నా, ప్రజాస్వామ్యం పరిరక్షించాబడాలన్నా కేంద్రంలో బీజేపీని సాగనంపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లాలోని వామపక్ష పార్టీల ఆద్వర్యంలో హనుమకొండ హరిత కాకతీయ హోటల్ లో కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ జిల్లా సదస్సుకు సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సీపీఎం, ఎం సీపీఐ(యు), ఆర్ఎస్పీ, న్యూడెమోక్రసీ నాయకులు ఎం. చుక్కయ్య, కె. శివాజీ, ఆర్. బాలరాజు తదితరులు అద్యక్షవర్గంగా వ్యవహరించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఒకే దేశం, ఒకే చట్టం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ అద్యక్ష తరహా పాలనకు ప్రయత్నిస్తున్నారని దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. నేడు దేశంలో అవినీతి పరులంతా బీజేపీ లోనే ఉన్నారని, విపక్షాల నాయకులను ఈడీ, సీబీఐ, ఐటీ లను ప్రయోగించి లొంగదీసుకుని బీజేపీ లోకి చేర్చుకుని క్లీన్ చీట్ ఇస్తున్నారని అన్నారు. వీటి నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే రామాలయం, సీఏఏ, హిందూత్వం పేరుతో ప్రజలను మభ్యపెటుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగాయని, దళిత వ్యతిరేక పార్టీ అయిన బీజేపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇవ్వడం సరికాదని అన్నారు. బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే ఉన్న రిజర్వేషన్ లను ఎత్తివేయడం ఖాయమన్నారు.అలాంటి పెత్తందారుల పార్టీకి ఎమ్మార్పీఎస్ మద్దతు తగదని అన్నారు. బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు గత పదేళ్లలో నిధుల కేటాయింపులో వివక్ష చూపింది విభజన హామీలైన బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే పరిశ్రమలు నెరవేర్చ లేదు విద్యుత్ ను కూడా ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని కోరారు. ఎం సీపీఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కులాలు, మతాల మద్య చిచ్చు పెడుతున్న బీజేపీ ప్రజల మౌళిక సమస్యలు పరిష్కరించలేకనే మతోన్మాద ఎజెండా ఎత్తుకున్నదని అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే శక్తులను నియంతృత్వంగా అణిచి వేసిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ విధానాలను రాష్ట్రంలో బీఆర్ఎస్ కూడా అనుసరించుకుంటూ వచ్చిందన్నారు. ఇలాంటి బీజేపీ, బీఆర్ఎస్ లాంటి బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కూడ గట్టి ముందుకు సాగాలని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, సామాన్యుల ఆదాయం తగ్గి ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయం పెరగడానికి మోదీ విధానాలే కారణమని, మోడీని ఎన్నికలలో ఓడిస్తేనే పేదలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, ఎం సీపీఐ, న్యూడెమోక్రసీ, సీపీఎం ఎంఎల్, ఆర్ ఎస్పీ, మాస్ లైన్, లిబరేషన్, పార్వర్డ్ బ్లాక్, ఎస్యూసీఐ, ఎంఎల్పీఐ నాయకులు దొంతి రాజేష్,గంగుల దయాకర్, రొయ్యల రాజు, రాచర్ల బాలరాజు, కె. శివాజీ, ఎన్. రవీందర్, కుమారస్వామి, ఆదరి శ్రీనివాస్, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతి



## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగుండగాని వేణు

మరిపెడ,ఏప్రిల్ 11,మేజర్ న్యూస్(సూర్య): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు,సమాజంలో కుల,లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని,విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని భావించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకుడు నేతావత్ రవీందర్, మరియు బీసీ సంక్షేమ సంఘం యువ నాయకులు సోమగాని సాయికుమార్ ,గుమ్మడల్లి లింగమూర్తి, తాడూరి రమేష్, కాసబోయిన నాగార్జున, ఏదులపురం ప్రవీణ్, అక్కినపల్లి వెంకట సాయి,బూక్య మేఘనాథ్, పెద్ద పోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.